# కమ్మజన సేవా సమితి

## గ్రామీణ కమ్మ విద్యార్థినుల వసతి గృహములు

KAMMA JANA SEVA SAMITHI
KJSS
FOR A BETTER FUTURE

డోర్ నెం. 14-14, వార్డు-3, కుందుల రోడ్డు, బృందావన్ గార్డెన్స్, గుంటూరు - 522 006,
ఫోన్ : 91-863-2355471, 2260666, 2377666 (ఆఫీసు)
Website : www.kammajanasevasamithi.com E-mail : kjss.office@gmail.com

విద్యార్థిని ఫోటో

## ప్రవేశ దరఖాస్తు

1) a) విద్యార్థిని పేరు : (ఇంటిపేరు) .................................. (పేరు) ..................................................

b) కులము : ..........................................................................................................

c) మతము : ..........................................................................................................

d) తండ్రి : ఉన్నారు / లేరు తల్లి : ఉన్నారు / లేరు

e) చదవబోవు తరగతి (2024 - 25) : ..........................................................................

f) చదవబోవు కళాశాల పేరు మరియు పూర్తి చిరునామా : ..........................................................

g) ఈ-మెయిల్ ఐడి : ..........................................................................................

h) వసతి గృహముల పూర్వ విద్యార్థిని అయినచో వివరములు : సంవత్సరము .......................... రూము నెం. : ..........
హాస్టల్ ఐడి. నెం. : .......................................

i) గత పరీక్షలలో వచ్చిన మార్కుల వివరములు : SSC Marks ................... %, Inter Marks ...................... %,
B.Tech (or) Degree Marks / GPA I, II, III ............ %, EAMCET / ECET / ICET Rank ...........

2) a) తండ్రి పేరు : ................................................, వృత్తి ......................., ఫోన్ నెం.............................

b) తల్లి పేరు : ..................................................., వృత్తి ......................., ఫోన్ నెం.............................

c) సంరక్షకుని పేరు : ................................................ సంబంధం .................., వృత్తి .......................,
(తల్లి / తండ్రి లేనివారు మాత్రమే వ్రాయాలి) ఫోన్ నెం...........................

d) వార్షిక ఆదాయం : ..........................................................................................

e) ఆస్తి వివరములు : పొలము : ............................ ఇల్లు .......................... వాహనము ........................

3) ప్రస్తుత చిరునామా శాశ్వత చిరునామా

.................................................................... ....................................................................

.................................................................... ....................................................................

ఫోన్ నెం. ........................................................ ....................................................................

4) **విద్యార్థిని / తండ్రి / తల్లి / సంరక్షకుని డిక్లరేషన్ :** పైన తెలియపరచిన వివరములు యదార్థమైనవి. ఈ దరఖాస్తుతో ఇచ్చిన నియమ నిబంధనలన్నీ చదివి బద్ధులమై ఉంటాము. మా అమ్మాయి హాస్టల్ నందు సెల్‌ఫోను దుర్వినియోగము చేసినచో ఫీజు అడగకుండా మీరు చెప్పిన విధముగా ఖాళీ చేయగలము. సెల్ ఫోన్ కూడా తిరిగి ఇవ్వనవసరము లేదు.

**తండ్రి సంతకము** **తల్లి సంతకము** **సంరక్షకుని సంతకము** **విద్యార్థిని సంతకము**

**దరఖాస్తుతో జత చేయవలసినవి :**

1. విద్యార్థిని ఫోటో ఒకటి అప్లికేషన్‌కు అతికించవలయును.
2. 10వ తరగతి నుండి విద్యార్థిని ముందు విద్యా సంవత్సరము వరకు అన్ని మార్కుల కాపీ జతచేయవలెను.
3. విద్యార్థిని కొరకు హాస్టలుకు వచ్చు తల్లి, తండ్రి / సంరక్షకుడు ఫోటోలు నిబంధనల పత్రముపై అంటించవలెను. ఫోటోలు ఇవ్వని సందర్శకులను అనుమతించరు.
4. డోనర్స్ / స్పాన్సర్స్ సీటు ఆశించిన యెడల రూ. లక్ష విరాళము ఇచ్చిన ఇద్దరు లేక రూ. 2 లక్షలు విరాళము ఇచ్చిన ఒక దాత ఉత్తరములు జత చేయవలెను. దాతల ఉత్తరములకు పది శాతము మార్కులు అదనముగా ఇవ్వబడును.
5. విద్యార్థిని మరియు తల్లిదండ్రులు రేషన్‌కార్డు మరియు ఆధార్‌కార్డు జతపరచవలెను.
6. నివాస ధృవీకరణ పత్రము, పొలం పాస్ బుక్ జిరాక్స్ జత చేయవలెను.
7. నిబంధనల కాపీ చదివి విద్యార్థిని, తల్లి, తండ్రి, సంరక్షకుడు పాలక మండలి సమక్షమున సంతకముచేసి ఈ ప్రవేశ దరఖాస్తుకు జతపరచవలెను.

**(సమితి దాతలకు విజ్ఞప్తి :**

విద్యార్థినులకు మార్కుల ప్రాతిపదికపై సీట్లు ఇవ్వబడును. కనుక దయచేసి 60 శాతము కన్నా తక్కువ మార్కులు వచ్చిన వారిని సిఫారసు చేయవలదు.)

.................................................. చదువుచున్న Ms. ..........................................................................

D/o. ...................................................... అడ్రస్సు ..........................................................................

ముందు తరగతులలో 60 శాతముకన్న ఎక్కువ మార్కులతో ప్రతిభ చూపించి ఈ KJSS విద్యార్థినుల హాస్టల్‌లో ప్రవేశము కొరకు చేసుకుంటున్న దరఖాస్తును కూలంకషముగా పరిశీలించి, సిఫారసు చేయడమైనది.

(రెండు లక్షల రూపాయల దాత అయినచో ఒక్కరు, ఒక లక్ష రూపాయల దాతలయినచో ఇద్దరి చేత సిఫారసు చేయించవలయును.)

1) KJSS దాత సంతకము ..................................

పేరు ......................................................

చిరునామా ................................................

ఫోన్ నం. .................................................

(విరాళం మొత్తము......................................)

2) KJSS దాత సంతకము ..........................................

పేరు ..............................................................

చిరునామా .......................................................

ఫోన్ నం. .........................................................

(విరాళం మొత్తము...............................................)

---

# FOR OFFICE USE ONLY

ఫీజు రశీదు నెం. తేది : రూ.

వసతి గృహములో చేరిన తేది : బ్లాకు పేరు : రూము నెం. :

**వార్డెన్ సంతకం** **గౌ॥ అధ్యక్షుల సంతకము** **గౌ॥ కార్యదర్శి సంతకం**

# కమ్మజన సేవా సమితి

KAMMA JANA SEVA SAMITHI
KJSS
FOR A BETTER FUTURE

డోర్ నెం. 14-14, వార్డు-3, కుందుల రోడ్డు, బృందావన్ గార్డెన్స్, గుంటూరు - 522 006
ఫోన్ : 91-863-2355471, 2260666 (ఆఫీసు)
Website : www.kammajanasevasamithi.com
E-mail : kjss.office@gmail.com

తల్లిదండ్రుల / సంరక్షకుల ఫోటోలు

## విద్యార్థినులకు కమ్మజన సేవా సమితి యాజమాన్యం కల్పించిన సౌకర్యాలు

1) మీ అమ్మాయి మీ ఇంటికి దూరంగా వున్నప్పటికీ ఆమె ఆలనా, పాలనా చూచుకునే వార్డెన్ ఇక్కడ వుంటారు. మీ అమ్మాయి బాగోగులను వార్డెన్ ద్వారా తెలుసుకోవచ్చును.

2) విద్యార్థినులు తమ కుటుంబ సభ్యుల బాగోగులను తెలుసుకొనడానికి గల అవసరాన్ని గుర్తించి హాస్టల్‌లో రూపాయి నాణెం వేసి మాట్లాడుకోగల ఫోన్లు అందుబాటులో వున్నాయి.

3) హాస్టల్‌లో విద్యాపరమైన అన్ని అవసరాలకు (ఆన్‌లైన్ పరీక్షలకు సంబంధించి కూడా) ఇక్కడ కంప్యూటర్లు విద్యార్థినులకు అందుబాటులో వున్నాయి. వీటిని సాయంత్రం 5 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు వినియోగించుకోవచ్చును. సెలవుదినాలలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 10 గంటల వరకు వినియోగించుకోవచ్చు

4) అందరు విద్యార్థునులకు ఆడిటోరియంలో ప్రొజెక్టరు సహాయంతో ఎల్.ఇ.డి. స్క్రీన్ ద్వారా ప్రతి ఆదివారం సినిమాలు, ఫంక్షన్ ప్రోగ్రామ్స్ ప్రదర్శించబడతాయి.

5) 20 లేదా అంతకన్నా ఎక్కువ మంది విద్యార్థినులకు ఏదైనా కోచింగ్ అవసరమయినచో సేవా సమితి ద్వారా ఏర్పాటు చేయబడును. ఇందువలన సమయం, డబ్బు ఆదా అవుతాయి. మరియు రక్షణ, భద్రత సమకూరుతాయి.

6) విద్యార్థినులకు అన్ని సంవత్సరముల వారికి 'ఉత్తమ విద్యార్థిని' అవార్డు ఇవ్వబడును.

7) 'స్పోకెన్ ఇంగ్లీషు' క్లాసుకు వెళ్ళి, సర్టిఫికెట్ పొందినవారు ఉపకార వేతనాలు పొందటానికి అర్హులు అవుతారు. (శ్రీశైలం అన్నసత్రం నుండి కానీ, కె.యల్.పి. నుండికానీ, లేదా ఇతర సంస్థల నుండిగాని ఉపకార వేతనాలు పొందిన వారు హాస్టల్ ఉపకారవేతనాలకు దరఖాస్తు చేసుకోకూడదు.)

8) ఆన్‌లైన్ అప్లికేషన్స్, ప్రాజెక్ట్ వర్క్‌లకు సంబంధించిన స్కానింగ్, జిరాక్స్, ప్రింట్ అవుట్ సౌకర్యం తక్కువ ధరలకే సేవా సమితి ద్వారా ఏర్పాటు చేయబడింది.

9) లాప్‌టాప్ ఉన్నవారికి ఉచితముగా సాఫ్ట్‌వేర్స్ ఏర్పాటు చేయబడుతుంది. బేసిక్ కోర్సులు ఉచితముగా నేర్పించబడును.

10) హాస్టల్‌లో అన్ని వసతులతో కూడిన డిజిటల్ గ్రంథాలయం అందుబాటులో ఉన్నది.

11) బస్సు సౌకర్యం లేని కాలేజీలకు సేవాసమితి తరఫున కాలేజీకి వెళ్ళి వచ్చుటకు బస్సు ఏర్పాటు ఉంది.

12) విద్యార్థినులు కాలేజీలకు, కోచింగ్ క్లాసులకు, ఇంటికి వెళ్ళిరావటానికి స్కాను లేదా గుర్తింపు కార్డులను ఏర్పాటు చేయడమైనది.

13) విద్యార్థినులకు కావలసిన ఇండోర్ గేమ్స్, ఆట వస్తువులు అందుబాటులో వుంచడమైనది.

14) విద్యార్థినుల ఆరోగ్య పరిరక్షణకు ప్రతి ఆదివారం సాయంత్రం హోమియోపతి డాక్టరుగారిని నియమించడం జరిగింది.

15) హాస్టల్‌లో 32 సి.సి. కెమేరాలతో విద్యార్థినుల దినచర్య, కార్యాలయంలో మానిటర్ ద్వారా పర్యవేక్షించబడుతుంది.

16) విద్యార్థినుల శరీర దారుఢ్యం కొరకు వ్యాయామశాల ఏర్పాటు చేయడమైనది.

17) తల్లిగాని, తండ్రిగాని, ఇద్దరూ గాని లేని ప్రతిభగల నిరుపేద విద్యార్థులకు హాస్టలు ఫీజు చెల్లించి చదివించగల దాతలు ఉన్నారు.

## విద్యార్థినులు హాస్టల్‌లో పాటించవలసిన నియమ నిబంధనలు

1) కాలేజీ యాజమాన్యం అవసరమని చెప్పిన యెడల మాత్రమే విద్యార్థినులకు సెల్‌ఫోన్ అనుమమతించబడును. వారి వారి కాలేజీ అవసరాలకు మాత్రమే సెల్‌ఫోన్ వాడవలసి వుంటుంది. రాత్రి 10-00 గంటలకు సెల్‌ఫోన్లు వార్డెన్ గారికి అప్పగించవలసి వుంటుంది.

2) సెల్‌ఫోన్ దుర్వినియోగం చేసినచో ఫీజు తిరిగి ఇవ్వకుండా హాస్టల్ ఖాళీచేసి వెళ్ళవలసి వుంటుంది.

3) విద్యార్థినులు వారి ఈ-మెయిల్, ఫేస్‌బుక్ చిరునామాలు ఇతరులకు ఇవ్వడంలో అప్రమత్తంగా వుండాలి. ఫేస్‌బుక్, వాట్సప్ వంటి మాధ్యమాల ద్వారా జరుగుతున్న అనర్థాలపట్ల అప్రమత్తంగా వుండాలి.

4) బయట కోచింగ్ క్లాసులకు వెళ్ళదలచినవారు తప్పనిసరిగా అధ్యక్షులు లేదా కార్యదర్శి గారి అనుమతి తీసుకొనవలెను. కోచింగ్ క్లాసులకు రాత్రి 8-00 గంటల వరకు మాత్రమే అనుమతించబడును. కాలేజీ నుండి హాస్టల్‌కు వచ్చిన తరువాత మాత్రమే కోచింగ్ క్లాసులకు వెళ్ళవలెను. కాలేజీ నుండి డైరెక్ట్‌గా వెళ్ళుటకు అనుమతించబడదు. కోచింగ్ క్లాసులకు ఒంటరిగా వెళ్ళడానికి అనుమతించబడదు.

5) ఇంటికి వెళ్ళుటకు అనుమతి కావలసిన వారు అప్లికేషన్‌లో ఇచ్చిన (తల్లిదండ్రుల / సంరక్షకుల) ఫోన్ నెంబరు నుండి మాత్రమే వారి నుండి ఫోన్ చేయించి, అనుమతి తీసుకొని వెళ్ళవలెను. ఇంటికి వెళ్ళవలసిన ప్రతిసారీ యాజమాన్యం నిర్ణయించిన వారిచే మాత్రమే అనుమతి తీసుకుని వెళ్ళవలయును. ఇంటికి వెళ్ళిన పిదప వార్డెన్‌కి తల్లితోగాని, తండ్రితోగాని ఫోన్ చేయించవలెను. అదే సమయంలో విద్యార్థినికూడా ఫోన్లో మాట్లాడవలెయును.

6) ఇంటికి అనుమతి నెలకు ఒక్కసారి మాత్రమే అత్యవసర పరిస్థితులలో ఇవ్వబడును. అనుమతిని దుర్వినియోగం చేసిన యెడల ఫీజు తిరిగి ఇవ్వకుండా హాస్టల్ నుండి పంపించి వేయబడుదురు.

7) ఇంటికి అనుమతి మీద వెళ్ళేవారు కాలేజీ నుండి కాక, హాస్టలు నుండి మాత్రమే వెళ్ళవలయును. మరలా ఇంటి నుండి హాస్టల్‌కు వచ్చిన పిదపనే కాలేజీకి వెళ్ళవలసి వుంటుంది.

8) సెలవులు ముగించుకుని ఇంటి నుండి బయలుదేరే ముందు బయలుదేరుతున్న తేదీ మరియు సమయం వారి తల్లిదండ్రులతో వ్రాయించి, సంతకం పెట్టించుకుని దానిని హాస్టల్ సెక్యూరిటీ వద్ద చూపించిన వారికి మాత్రమే హాస్టల్ లోపలకు అనుమతి లభించును.

9) విద్యార్థినులు తల్లిదండ్రులనుగాని, స్నేహితులనుగాని, బంధువులను గాని వారి గదులకు తీసుకుని వెళ్ళరాదు. ఏర్పాటు చేసిన పేరెంట్స్ / డాక్టరు రూములో మాట్లాడి పంపించేయవలెను.

10) విద్యార్థినులు రూములలో తమ వస్తువులు, ఫోన్లు, లాప్‌టాప్‌లు, నగదు జాగ్రత్త పరచుకోవాలి. అవి పోయిన యెడల పాలక వర్గానికి ఎటువంటి సంబంధము లేదు.

11) విద్యార్థినులు తమకు కేటాయించిన బెడ్ మరియు ప్రదేశమును ప్రతిరోజూ శుభ్రపరచుకొనవలెను.

12) బాత్‌రూమ్స్‌లో, టాయ్‌లెట్స్‌లో, వాష్‌బేసిన్‌లలో నీళ్ళ కుళాయిలను వదిలివేయరాదు. నీళ్ళు వృథా చేయరాదు.

13) డైనింగ్ హాల్‌కు వెళ్ళే సమయంలోగాని, కాలేజికి వెళ్ళే సమయంలోగాని లైట్లు, ఫ్యాన్లు ఆపివేయవలెను. రాత్రి గం. 10-30 ని.లకు లైట్లు ఆపివేయవలెను. ఆ తరువాత చదువుకోవలసి వచ్చిన యెడల కారిడార్‌లోగాని, సీనియర్ బ్లాకులోగాని, రీడింగ్ రూమ్‌లోగాని కూర్చుని చదువుకొనవలసి వుంటుంది.

14) తలుపులు, గోడలపై వ్రాతలు, మరకలు ఉన్నచో ఆ మంచంవారే బాధ్యత వహించవలెను.

15) హాస్టల్ పరిసరాలను పరిశుభ్రముగా వుంచవలెను.

16) భోజనశాలలో ఆహారము వృథా చేయరాదు.

17) బయట తినుబండారాలు రూమ్స్‌కి తీసుకువెళ్ళరాదు. పండ్లు, ఇంటివద్ద వండినవి మాత్రమే అనుమతింప బడతాయి.

18) డైనింగ్ హాలుకు వెళ్ళునప్పుడు వార్డెన్ సూచించిన నిబంధనలను పాటించవలెను.

19) డోనార్స్‌ని, కమిటీ మెంబర్స్‌ని, వార్డెన్స్‌ని, ఇతర పెద్దలను మరియు మీ తోటివారిని గౌరవించడం మీ వినయ విధేయతలకు నిదర్శనం.

20) మీటింగులు జరిగే సమయంలో నిశ్శబ్దంను పాటించవలెను.

21) అపరిచిత వ్యక్తులతో పరిచయాలు పెంచుకోరాదు.

22) తమ తమ కాలేజీలకు కాలేజి బస్సులోనే వెళ్ళిరావలయును. ఏ ఇతర వాహనములో కాలేజీకి వెళ్ళుటకు గాని, కాలేజీ నుండి వచ్చుటకుగాని అనుమతింపబడరు (కనుక 5 నిమిషాలు ముందు నుండే కాలేజీ బస్సు కొరకు నిరీక్షించాలి).

23) కోవిడ్-19 నిబంధనలు ఎల్లవేళలా పాటించవలయును.

24) కౌన్సిలింగ్ ద్వారా వెనుకబడిన విద్యార్థినుల వృద్ధికి ప్రయత్నించడానికి గాను ప్రతి విద్యార్థిని తమ తమ ప్రతి సెమిస్టరు మిడ్‌టర్మ్, ఫైనల్ మార్కులు లేదా గ్రేడ్ కార్డుల కాపీలను యాజమాన్యానికి తప్పనిసరిగా సమర్పించవలసి వుంటుంది.

25) వసతి గృహములో విద్యార్థినులు యీ క్రింది తెలిపిన సమయ పాలన పాటించవలెను. (ప్రతి విద్యార్థిని ఉదయం 5 గంటలకు ముందుగా నిద్రలేవాలి).

26) ఫేక్ మార్పు పెట్టినవారికి ప్రవేశము లేదు.

## విద్యార్థినుల తల్లిదండ్రుల / సంరక్షకుల బాధ్యతలు

మీ కుమార్తెను సురక్షితమైన కమ్మజన సేవా సమితి నిర్వహించే హాస్టల్‌లో చేర్చదలచినందుకు అభినందనలు. విద్యార్థినులు బాగా చదువుకుని జీవితంలో రాణించడానికి కావలసిన అన్ని సౌకర్యాలను యాజమాన్యం కల్పిస్తుంది. అందుకు విద్యార్థినులతోపాటు తల్లిదండ్రుల సహకారం ఎంతో అవసరం. అప్పుడే ఉత్తమ ఫలితాలు సాధించడానికి వీలవుతుంది.

1) వార్డెన్ ఫోన్ నంబరు తల్లిదండ్రులు లేదా సంరక్షకులు తప్పకుండా దగ్గర ఉంచుకోవలయును.

2) తమ అమ్మాయి ఉండే బ్లాకు నంబరు, రూము నంబరు ఖచ్చితంగా తెలుసుకుని ఉండాలి. వార్డెన్‌తో మాట్లాడవలసి వచ్చినపుడు ఆ సమాచారం చాల అవసరం.

3) మీరు హాస్టల్ కోసం పెట్టుకున్న దరఖాస్తులో మీరు ఎప్పుడూ అందుబాటులో వుండే ఫోను నంబరు (తల్లి, తండ్రి ఇద్దరిదీ) ఇవ్వాలి. మీరు హాస్టల్ వారితో జరిపే లావాదేవీలన్నీ ఈ దరఖాస్తులో ఇచ్చిన ఫోన్ నంబర్ల నుండి మాత్రమే జరపాలి.

4) విద్యార్థిని ఏ కారణం చేతనైనా ఇంటికి వెళ్ళవలసి వస్తే వార్డెన్ మరియు ఆఫీసు మేనేజర్ / నిర్ణయించిన పాలకవర్గ సభ్యుల అనుమతి తప్పనిసరి. తల్లిదండ్రులు / సంరక్షకులు దరఖాస్తులో పొందుపరచిన ఫోన్ నంబరు నుండి మాత్రమే సంబంధిత వార్డెన్‌కు ఫోన్ చేసి అనుమతి తీసుకొనవలసి వుంటుంది.

5) విద్యార్థిని హాస్టల్ నుండి ఇంటికి వచ్చే సందర్భంలో ఆమె బయలుదేరిన తేదీ, సమయం, అనుమతి పత్రం మీద వ్రాయ బడుతుంది. ఇంటికి వచ్చిన పిదప దరఖాస్తులో నమోదు చేసిన ఫోన్ నంబరు నుండి మీ అమ్మాయి ఇంటికి చేరిన సమయం, తేదీ తల్లిగాని, తండ్రిగాని మరియు విద్యార్థిని వార్డెన్ గారితో చెప్పవలసి వుంటుంది.

6) అలాగే విద్యార్థిని సెలవుల అనంతరం ఇంటి నుండి బయలుదేరే సమయం, తేదీ తల్లిగాని, తండ్రిగాని మరియు విద్యార్థిని వార్డెన్ గారికి తెలియపరచాలి. వార్డెన్‌గారు విద్యార్థిని హాస్టల్‌కు చేరిన పిదప దరఖాస్తులో ఇచ్చిన నెంబరుకు ఫోన్ చేసి విద్యార్థిని హాస్టల్‌కు చేరిన సమయం, తేదీ తల్లిదండ్రులకు తెలియజేయడం జరుగుతుంది. ఏదైనా తేడా వుంటే, వెంటనే వ్రాత పూర్వకంగా అధ్యక్షుల వారి దృష్టికి తీసుకురావడం తల్లిదండ్రుల / సంరక్షకుల బాధ్యత. ఇది విద్యార్థినుల సురక్షితం కోసం తీసుకున్న నిర్ణయం. ప్రస్తుత పరిస్థితుల్లో ముందు జాగ్రత్తచర్యలు తప్పనిసరి అవుతున్నాయి. తల్లిదండ్రులు సహకరించాలి.

7) అత్యవసర పరిస్థితులలో విద్యార్థినిని తల్లిదండ్రులు నేరుగా కాలేజీ నుండి తీసుకువెళ్ళ వలసి వచ్చిన యెడల లేదా విద్యార్థిని తానుగా కాలేజీ నుండి నేరుగా ఇంటికి వెళ్ళవలసి వచ్చిన యెడల ముందుగా వార్డెన్‌కి తప్పక విషయం తెలిపి, అనుమతి పొందవలయును. ఈ అనుమతి తల్లిదండ్రులకు మాత్రమే లభించును. మరల విద్యార్థిని హాస్టల్‌కు వచ్చేటప్పుడు తల్లిదండ్రులు వెంటరావలసి వుంటుంది.

8) తల్లిదండ్రుల / సంరక్షకుల సమావేశము ఏర్పాటు చేసినప్పుడు తప్పకుండా రావలసి వుంటుంది.

9) మీ అమ్మాయిని హాస్టలులో చేర్చదలచినచో పై నిబంధనలన్నియు క్షుణ్ణంగా చదివి అర్థంచేసుకుని, చేర్చుటకు నిర్ణయించుకున్న తరువాత విద్యార్థినిగాని, తల్లిదండ్రులుగాని అప్లికేషను ఫారం మరియు నియమ నిబంధనలు కంప్యూటరు నుండి డౌన్‌లోడ్ చేసుకుని, ప్రింటు ద్వారా కాని, లేదా డైరెక్ట్‌గా కమ్మజన సేవాసమితి ఆఫీసు ద్వారా గాని పొంది, 3 కాపీలను తయారు చేసుకుని నింపవలసి వుంటుంది. పై నిబంధనలకు అంగీకరించిన యెడల మీ అమ్మాయిని హాస్టల్‌లో చేర్చు సమయంలో మీ అమ్మాయి, తల్లి, తండ్రి సేవా సమితి పాలకమండలి సమక్షంలో అప్లికేషన్ ఫారం మీద మరియు నిబంధనల పత్రం మీద (3 కాపీల మీద స్వహస్తాలతో) మీ అంగీకారం తెలుపుతూ సంతకం / వేలిముద్ర చేయవలసి వుంటుంది. ఆ విధంగా సంతకాలు చేసిన 3 కాపీలు, ఒకటి యాజమాన్యం వద్ద, ఒకటి తల్లిదండ్రులవద్ద, ఒకటి విద్యార్థిని వద్ద విద్యార్థిని హాస్టల్‌లో వున్నంత కాలం జాగ్రత్త చేయబడవలెను.

10) విద్యార్థినిని చూడటానికి వచ్చేవారి ఫోటోలు నియమనిబంధనల పత్రంపై భాగములో అంటించవలెను. వారు అమ్మ, నాన్న, మామయ్య, అత్తయ్య, అమ్మమ్మ, తాతయ్య ఎవరయినా ఇద్దరిని మాత్రమే అంటించవలెను. ఆ ఇద్దరు మాత్రమే హాస్టల్‌కు అనుమతింపబడుదురు.

11) మీ విద్యార్థిని చదువు ఎలా సాగుతుందో తెలుసుకొనడానికి ఆమె చదివే కళాశాల నుండి ఆమె హాజరు, మార్కుల వివరాలు తెలుసుకోవాలని విజ్ఞప్తి.

12) మీ అమ్మయిని చూడటానికి ఆదివారముగాని లేదా పబ్లిక్ సెలవు ప్రకటించిన రోజున గాని నెలకు ఒకసారి మాత్రమే రావలయును. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 7 గంటల వరకు అనుమతించబడుదురు.

13) వివాహము అయిన వారికి హాస్టల్‌లో ప్రవేశము లేదు.

14) దరఖాస్తులో ఇచ్చిన ఫోటో, ఫోన్ నంబరు మార్చవలసి వచ్చిన యెడల ఒక్కసారి మాత్రమే అనుమతించబడును.

15) తల్లిదండ్రులు మరియు విద్యార్థినులు పైన పొందుపరచిన నియమ నిబంధనలు, బాధ్యతలు క్షుణ్ణంగా చదువుకొని, అర్థం చేసుకుని దరఖాస్తు చేసుకొనవలసినదిగా మనవి.

1) 2024 - 25 విద్యాసంవత్సరం వసతి గృహంలో జూన్ 1వ తేది నుండి ప్రారంభించబడును.

2) ఫీజు మొత్తము 24-25 విద్యాసంవత్సరానికి ఒకేసారి చెల్లించవలసి ఉంటుంది.

3) ఈ విధముగా అయినచో

☞ **న్యూ బ్లాక్‌లో + GSTతో కలుపుకొని 10 మాసాలకు అసలు రూ. 28,000/- + GST 2170/- మొత్తము = రూ. 30,170/-**

☞ **సీనియర్ బ్లాక్, జూనియర్ బ్లాక్‌లలో +GSTతో కలుపుకొని 10 మాసాలకు అసలు రూ. 26,000/- + GST రూ. 1930/- మొత్తం = రూ. 27,930/-**

☞ **జెకెసి కాలేజి వారికి బస్సు ఫీజు కలుపుకొని 10 మాసాలకు అసలు రూ. 28,000/- + GST రూ. 2170/- మొత్తం రూ. 30,170/-.**

4) ఎవరైనా మధ్యలో వసతి గృహం ఖాళీ చేసి వెళ్ళవలసి వచ్చినచో ఒక నెల ఫీజు పరిపాలన ఖర్చుల క్రింద మినహాయించుకొని మిగతా ఫీజు తిరిగి ఇవ్వబడును.

5) చెల్లించే ఫీజులు విద్యార్థినుల విద్యా సంవత్సరం కొనసాగించుటకు మాత్రమే లెక్కించబడును. విద్యా సంవత్సరము అయిపోయిన తరువాత విద్యార్థినులు EAMCET, ICET, ECET, CRE, TOFEL, GRE, GATE మొదలగు క్లాసులకు వెళ్ళవలసి వచ్చినచో వాటికి నెలవారీ ఫీజు చెల్లించవలెను.

6) వసతి గృహంలో ఫీజు చెల్లించి మొదటి సంవత్సరం చేరే విద్యార్థులకు గుంటూరు పరిసర ప్రాంతాలలో కాలేజీ సీటు రాని పక్షంలో, అసలు వసతి గృహంలో చేరకుండా ఉన్నచో వారి ఫీజు మొత్తాన్ని జియస్‌టి మినహాయించుకొని ఇవ్వబడును.

పైన వివరించిన విద్యార్థిని అభివృద్ధికి తోడ్పడే నియమ నిబంధనలు మరియు తల్లిదండ్రుల బాధ్యతలను క్షుణ్ణంగా అర్థం చేసుకుని వీటన్నింటికి బద్ధులమై ఉంటామని తెలుపుతూ, మా అమ్మాయిని మీ హాస్టల్ నందు మీ సంరక్షణలో ఉంచుటకు మనస్ఫూర్తిగా అంగీకరిస్తున్నాము.

తల్లి తండ్రి సంరక్షకుడు విద్యార్థిని పాలకమండలి అభ్యర్థి